TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 150 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, మే 01, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# ప్రజలపై వరాల జల్లు కురిపించిన ఉమ్మడి మేనిఫెస్టో

- అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణం
- మహిళలు, బిసిలు లక్ష్యంగా వరాల ప్రకటన
- ఇంటింటికీ రక్షిత మంచినీటి సౌకర్యం
- ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు
- మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ప్రతి మహిళకు 1500 ఆర్థిక సాయం
- నిరుద్యోగుల కోసం స్కిల్ సెంటర్ల ఏర్పాటు
- అంకుర పరిశ్రమలకు పదిలక్షల సాయం
- మెగా డిఎస్సీతో పాటు..ఏటా జాబ్ కేలండర్
- దామాషా ప్రకారం బీసీ కులాల కార్పొరేషన్లు
- హజ్ యాత్రకు లక్ష రూపాయాల ఆర్థిక సాయం
- స్వయం ఉపాధి కోసం ఏటా పదివేల కోట్లు
- నిరుద్యోగ యువతకు ఉద్యోగ భృతి
- మేనిఫెస్టో మేరకు నడుచుకుంటామన్న చంద్రబాబు



6

అమరావతి,ఏప్రిల్30(పీపుల్స్ మోటివేషన్) : ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ కూటమి మేనిఫెస్టో విడుదలైంది. రాష్ట్రంలో మహిళలపై వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే ఇవి చేస్తామంటూ ఆడబిడ్డల కోసం అదిరిపోయే స్కీమ్స్ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించారు. ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా ఈ పథకాలను ప్రకటించారు. తెదేపా-భాజపా-జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సిద్దార్థ్‌నాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ



- రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగింపు
- ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా
- రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి
- మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ

7

## టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు
- మళ్లీ అమ్మాయిలదే హవా
- నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు

7



## ఉమ్మడి మేనిఫెస్టోలో మోడీ ఫోటో ఎందుకు లేదు




- ఢిల్లీ నుంచి ఫోన్ కాల్ రావడంతో తొలగింపు
- బిజెపి బలవంతపు మద్దతు ఇస్తోందని గుర్తించాలి
- బాబును బిజెపి నమ్మడం లేదని తెలుసుకోండి
- మేనిఫెస్టోలను అమలు చేసే ధైర్యం బాబుకు లేదు
- అందరినీ మోసం చేయడమే బాబు లక్ష్యం
- ప్రచారంలో సిఎం జగన్ విసుర్లు

6

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ప్రియంక దూరం

- ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా వ్యూహం

న్యూఢిల్లీ,ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):



లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా నిర్ణయించు కున్నట్లు తెలుస్తోంది. ఒక్క సీటు నుంచి పోటీ చేయకుండా దేశ వ్యాప్తంగా ప్రచా రం చేస్తే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆమె భావిస్తున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా తాను పోటీ చేస్తే వారసత్వంపై విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రియాంక అభిప్రాయపడు తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోటీకి దూరంగా ఉంటూ పార్టీ తరుపున ప్రచారం చేయాలని ప్రియాంక ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. మే 3వ తేదీ నుంచి ఆమె యూపీలో ప్రచారం ప్రారంభించనున్నట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ లోక్ల సభ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనేదానిపై మరో 24 గంటల్లో క్లారిటీ రానుంది. అమేథీ నుంచి పోటీ చేసేందుకు ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇక అమేథీ నుంచి బీజేపీ తమ అభ్యర్థిగా స్మృతి ఇరానీని ప్రకటించగా ఆమె నిన్న నామినేషన్ వేశారు. ఇక రాహుల్ గాంధీ గతంలో కేరళలోని వాయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. దీంతో మళ్లీ అక్కడినుంచే పోటీకి దిగారు.

## విజయవాడ రూట్లో మరిన్ని బస్సులు: ఆర్టీసీ



హైదరాబాద్, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):

ప్రయాణికులకు టిఎస్ ఆర్టీసి మరో శుభవార్త చెప్పింది. ఈ మేరకు హైదరాబాద్- టు విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారి కోసం ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సును అందుబాటులో తీసుకొచ్చినట్లుగా టిఎస్ ఆర్టీసి వెల్లడించింది. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా హైదరాబాద్- టు విజయవాడ మార్గంలో ప్రతిరోజు 120కి పైగా బస్సులను సంస్థ నడుపుతోంది. అదేవిధంగా బస్సుల్లో ముందస్తుగా రిజర్వేషన్ చేసుకునే వారికి 10 శాతం డిస్కౌంట్‌ను సంస్థ కల్పించింది.ఆ రాయితీ రిటర్న్ జర్నీకి కూడా వర్తిస్తుందని ఆర్టీసి అధికారులు తెలిపారు. టిఎస్ ఆర్టీసి బస్సుల్లో అడ్వాన్స్ రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్ ను సంప్రదించాలని ఆర్టీసి ఎండి సజ్జనార్ ట్విట్టర్‌లో పోస్ట్ షేర్ చేశారు. అందులో లహరి ఎసి స్లీపర్ 2, నాన్ ఎసి స్లీపర్ కమ్ సీటర్ 2, గరుడ 10, గరుడ ప్లస్ 9, రాజధాని 41, సూపర్ లగ్జరీ 62 బస్సులు ఉన్నాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# ప్రచారంలో.. అందరూ జాదూగాళ్లే !

సిద్ధాంతాలు పక్కకు పోయాయి. సమస్యల ప్రస్తావన లేదు. ఎదుటివారిని బురిడీ కొట్టించడం..బురదజల్లడం, ఓట్లను లాగడం వంటి విద్యల్లో రాజకీయ నేతలు ఆరితేరారు. రాజకీయం లాభసాటి వ్యాపారంగా మారడంతో అబద్ధాలు ప్రచారం చేయడం..ఫేక్ వీడియోలు విడుదల చేయడం ఎన్నికల్లో సర్వసాధారణం అయ్యింది. ఓ మూడు నెలలు కష్టపడితే ఐదేళ్లు అధికారం వెలగబెట్టవచ్చు. ప్రజలను నిత్యం మోసం చేస్తూ ఉండవచ్చు. అందినకాడికి దోచుకోవచ్చు. ఇందుకు ఎవరూ అతీతులు కారు. అంతా ఒకే తాను ముక్కలు. ఇందులో ఒకరికి ఒకరు పోటీ పడుతున్న తీరు భారత ప్రజాస్వామ్యంలో వేళ్లూనుకుపోయింది. ప్రజలు పేదలుగా ఉండిపోవాలి. అడుక్కుతినే స్థితి నుంచి దాటి రావద్దు. ఉచిత బియ్యం, పెన్షన్లు, ఇళ్ల పందేరం, డబ్బుల పందేరం వంటివి చూపి ఓట్లు కొల్లగొట్టడం అలవాటు చేసుకున్నారు. దేశంలో కీలకమైన సమస్యలను పరిష్కరించే సత్తా నేతల్లో కానరావడం లేదు. సాగు,తాగునీటి సమస్యలను పరిష్కరించే ఉపాయాలు నేతల్లో లేవు. వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లవచ్చో..అన్న లోచనలు అస్సలు లేవు. పన్నులు పెంచడం, పందేరం చేయడంలో నేతలు పోటీ పడుతున్నారు. దీనికోసం మనమంతా ఓట్లు వేస్తున్నామని గుర్తించడం లేదు. ఎన్నికలలో ప్రజలను నమ్మించేందుకు అన్ని పార్టీలు కూడా మితిమీరిన వాగ్దానాలు చేయటం చూస్తున్నాం. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. పరస్పర ఆరోపణలు చేసుకోవటం హద్దులు దాటింది. కొత్తగా వీడియోలు మార్ఫింగ్ చేయడం..చెప్పని డైలాగులు చొప్పించడం వంటివి కూడా చేస్తూ ఎదుటి వారిని ప్రజల్లో బద్నాం చేయడంలో నిష్ణాతులు అవుతున్నారు. ఈసారి చూస్తున్నంతగా అబద్ధాలు, పరస్పర దూషణలు గతంలో ఎన్నడూ లేవు. తిట్టుకోవడంలో ఒకరిని మించి ఒకరు పోటీ పడుతున్నారు. సభ్య సమాజం ఒకటి ఉందన్న విషయం మరిచిపోయారు. సోషల్ మీడియా ముఖ్యంగా టీవీలు, యూట్యూబుల్లో ఈ పైత్యం పెరిగింది. రాజకీయ పార్టీల మధ్య పోటీ అన్నది పోయి..వ్యక్తుల మధ్య దూషణల పోటీలాగా ఎన్నికల ప్రచారం సాగుతోంది. మేనిఫెస్టోలను ప్రకటించినపుడు అలవిగాని హామీలు అన్నీ ఇందులో చోటు చేసుకుంటున్నాయి. కలిపి నోట్లో ముద్ద పెట్టడమే తరువాయి అన్నచందంగా హాల జాబితా తయారయ్యింది. ఇక విషయం ఏదైనా ప్రజల వద్దకు వెళ్లి విషప్రచారాలు చేసుకోవడంలో నైపుణ్యాలు ప్రదర్శిస్తున్నారు. అబద్ధాలు, ఆరోపణలు, చివరకు ఎన్నడూ లేని విధంగా వ్యక్తిగత దూషణలు పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంతగా పతనం అయ్యిందో తాజా ఎన్నికల ప్రచారం చూస్తే తెలుస్తుంది. తమ పాలనా కాలంలో చేసిన మంచిపట్ల ప్రజలకు విశ్వాసం కల్పించలేక పోతున్నారు. అందుకు కారణం.. సమస్యలను పరిష్కరించే సత్తా ప్రదర్శించలేక పోవడమే. అయినప్పటికీ అధికారం కోసం నానా గడ్డీ కరుస్తున్నారు. ప్రజలను మరోమారు వంచించాలంటే అబద్ధాలే అవసరం అని గుర్తిస్తున్నారు. అబద్ధాలతో, ప్రత్యర్థులపైన ఆరోపణలతో ఏదో ఒక విధంగా మెప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తమ వైఫల్యాలను, బలహీనతలను ప్రజల దృష్టిలో మరుగునపడేట్లు చేయడం కోసం ఎదుటి పక్షంపై ఎంతకైనా తెగిస్తున్నారు. బురదజల్లుతున్నారు. ఇలా ప్రజల దృష్టిని పక్క దారి పట్టించేందుకు అవసరమైన టక్కుటమార, గజకర్ణ,గోకర్ణ విద్యలన్నీ ప్రదర్శిస్తున్నారు. అబద్ధాలు, ఆరోపణలు, దూషణలతో హంగామా సృష్టించడంలో రాటుదేలారు. ఇలాంటి ప్రచారాలతో వ్యక్తులు స్థాయి, సంస్కృతి, సంస్కారం, నాగరికత, ప్రజాస్వామిక విలువలు పతనమవుతుండటం చూస్తున్నాం. అధికారం ద్వారా సంపదను పోగుచేసుకోవడం లక్ష్యంగా రాజకీయం సాగడం వల్ల అధికారం కోసం ఇలా నానాగడ్డీ కరుస్తున్నారు. మనకు స్వాతంత్రం లభించినప్పటి నుంచి పాలించిన పార్టీలు గాని, తర్వాత ఉనికిలోకి వచ్చిన ప్రాంతీయ పార్టీలు, కులపార్టీలు, వేర్వేరు సిద్ధాంతాల పార్టీల గాని క్రమంగా తమ పరిపాలనలో విఫలమవుతూ వచ్చాయి. సిద్ధాంతాలకు దూరమవుతూ వచ్చాయి. ఆర్థిక సంస్కరణలు వ్యక్తులు, నాయకులు, పార్టీలు సంస్థల ప్రాపంచిక దృక్పథాన్ని గణనీయంగా ప్రభావితం చేయసాగింది. అధికారంలో ఉంటే సుఖాలు అనుభవించవచ్చు. అప్పనంగా సంపాదించవచ్చు. అన్న ఏకైక లక్ష్యం కోసం రాజకీయ పార్టీలు ప్రజలను సమిధలుగా చేస్తున్న తీరు ప్రతి ఎన్నికల్లోనూ చూస్తున్నాం. ప్రజలు మంచి అనుకున్న వారిని నమ్మి గద్దెనెక్కించినా వారు కూడా అలాగే తయరావుతున్నారు. తెలంగాణలో ఉద్యమం చ ఏసిన పార్టీనే గద్దెనెక్కిస్తే ఎంతగా భ్రష్టపట్టించిందో చూశాం. ఎపిలో అయితే బటన్ నొక్కుడే అభివృద్ధి అని కొత్త తరహా రాజకీయం నెరిపారు. ఇలా ఎవరిని నమ్మాలి. కేంద్రంలో మోడీని నమ్మితే ఆదానీ, అంబానీలు రాజ్యమేలుతున్నారు. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు వేస్తూ..బతకడం అన్నది భారంగా చేశారు. అంతకు ముందు పదేళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి ఊడలు విశ్వవ్యాప్తం అయ్యాయి. అయినా ఇవే పార్టీలు మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నాయి.దశాబ్దాలు గడిచిన తర్వాత కూడా నేటికీ ఇదే దుస్థితి కొనసాగుతున్నది. చివరకు వామపక్షాల ఏలుబడిలో వరుసగా 34 సంవత్సరాలు బెంగాల్ ఎలా తయారయ్యిందో చూశాం. అందరూ రాజకీయాధికార సాధన, ధన సంపాదనలనే ఏకైక ధ్యేయంగా మార్చి, అబద్ధాలు, ఆరోపణలు దూషణలు చేసుకోవటం కారణంగానే భారత ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రతి ఎన్నికల్లో ఓడిపోతున్నారు. ఈ సువిశాల దేశంలోని అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాల ప్రజలను రాజకీయ పార్టీలు బలిపశువులను చేస్తున్నారు. ఎన్నకల ప్రచారాలు శృతిమించటం, గతంలో ఎన్నడూలేని స్థాయిలో ఆరోపణలు, దూషణలు , డబ్బులు వెదజల్లడం వంటి చర్యల కారణంగా మన వ్యవస్థ దెబ్బతింటూనే ఉంది.

# రాష్ట్రాన్ని బీజేపికి తాకట్టు పెట్టేలా ఉమ్మడి మ్యానిఫెస్టో

- విభజన హామీలు, ప్రత్యేక హౌదా, విశాఖ ఉక్కు ఏదీ
- పోలవరం నిర్వాసితుల ప్రస్తావనే ఎందుకు రాలేదు
- ఉమ్మడి మ్యానిఫెస్టోపై సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**అమరావతి, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**


బిజెపి, టిడిపి, జనసేన కూటమి నాయకులు విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టోలో విభజన హామీలు, ప్రత్యేక హౌదా, విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితుల ప్రస్తావనే చేయకపోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. బిజెపి, టిడిపి, జనసేన మానిఫెస్టోపై ఆయన మాట్లాడుతూ.. అస్పష్టమైన వాగ్దానాలతో ప్రజలకి ఒరిగింది ఏమీ లేదని, రాష్ట్రాన్ని బీజేపికి తాకట్టు పెట్టేలా ఉమ్మడి మ్యానిఫెస్టో ఉందన్నారు.

# కోవిడ్ వ్యాక్సిన్‌పై మరో దుమారం

- దుష్ప్రభావాలు ఉన్నాయని గుర్తింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

కొవిడ్-19 వ్యాక్సిన్‌పై మరోసారి వివాదం ముసురుకుంది. ఇన్నాళ్లు దీనిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నప్పటికి అధికారికంగా ఎవరూ సైడ్‌ఎఫెక్ట్స్‌ను ఎత్తి చూపలేదు. ఈ కొవిడ వ్యాక్సిన్‌తో దుష్ప్రభావాలు ఉన్నాయని తొలిసారిగా ఆస్ట్రాజెనెకా ఫార్మాస్యూటికల్ దిగ్గజం నోరు విప్పింది. యునైటెడ్ కింగ్‌డమ్ హైకోర్టు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో కీలక అంశాలను వెల్లడించింది ఆస్ట్రాజెనెకా సంస్థ. చాలా అరుదైన సందర్భాల్లో వచ్చే టీటీఎస్‌కి కొవిడ్ -19 వ్యాక్సిన్ కారణం కావచ్చని పేర్కొంది. టీటీఎస్ అంటే థ్రాంబోసిస్ విత్ థ్రాంబోసైటోపెనియా సింద్రోమ్. ఈ వ్యాధి కారణంగా రక్తం గడ్డకట్టడం జరుగుతుందని అదే టైంలో రక్తంలోని ప్లేట్‌లెట్ కౌంట్‌ను కూడా తగ్గిస్తుందని తెలిపిందని టెలిగ్రాఫ్ పేర్కొంది. కోవిషీల్డ్‌తోపాటు వాక్స్జ్రెవ్రియా వ్యాక్సిన్‌ను ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ కలిసి రూపొందించాయి. ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక ఆరోపణలు వచ్చాయి. దీని వల్ల రోగులు వేరే వ్యాధుల బారిన పడుతున్నారని చాలా మంది వైద్యులు మొత్తుకున్నారు. కానీ ఆస్ట్రాజెనెకా మాత్రం వాటిని ఖండిస్తూ వచ్చింది. కోర్టుల్లో కూడా చాలా కేసులు ఈ వ్యాక్సిన్‌పై వేశారు. ఇన్నాళ్లకు వాటన్నింటికీ పుల్‌స్టాప్



పెడుతూ తాము తయారు చేసిన వ్యాక్సిన్ వల్ల సైడ్‌ఎఫెక్ట్ ఉన్నట్టు కోర్టుకు తెలిపిందీ ఆస్ట్రాజెనెకా. ఈ వ్యాక్సిన్ వల్ల చాలా మంది తీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారని వేర్వేరు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని కేసులు రిజిస్టర్ అయ్యాయి. కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ కంపెనీకి వ్యతిరేకంగా మొదటి కేసును జామీ స్కాట్ అనే వ్యక్తి దాఖలు చేశాడు. 44 ఏళ్ల స్కాట్ వ్యాక్సిన్ తీసుకున్న పది రోజులకే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడే అతన్ని ఆసుపత్రిలో చేర్పిస్తే వ్యాక్సిన్ వల్ల వచ్చే ఇమ్యూన్ థ్రాంబోసైటోపెనియాగా వైద్యులు అనుమానించారు. స్కాట్ తాత్కాలికంగా కోలుకున్నా పూర్తిగా ఆరోగ్యవంతుడు కాలేకపోయాడు. ఆయన మెదడు దెబ్బతింది. ఆ వ్యక్తి బతకడం కష్టమని పదే పదే వైద్యులు కుటుంబాని చెపుతూ వచ్చారు. దీనంతతటికీ వ్యాక్సినే కారణమని గ్రహించిన స్కాట్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయనతోపాటు సుమారు 51 కేసులు నమోదు అయ్యాయి. వీళ్లంతా వంద మిలియన్ డాలర్లు నష్టపరిహారం సంస్థ నుంచి కోరుతున్నారు. ఇన్నాళ్లూ ఈ ఆరోపణలు ఖండిస్తూ వచ్చింది ఆస్ట్రాజెనెకా. టీటీఎస్ కు కారణం వ్యాక్సిన్ అనే వాదనతో తాము ఏకీభవించబోమంటూ వాదిస్తూ వచ్చారు. ఇన్నాళ్లు తప్పు అన్నది ఇప్పుడు ఒప్పుకుందా సంస్థ. ఫిబ్రవరిలో కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో సంస్థ ఇలా చెప్పుకొచ్చింది.' ఏజెడ్ టీకా వల్ల చాలా అరుదైన సందర్భాల్లో టీటీఎస్‌కి కారమమవుతుందని గ్రహించాం. దీనికి కారణాలు మాత్రం తెలియడం లేదు. బాధితుల తరఫున వాదించిన లాయర్లు... వ్యాక్సిన్ లోపభూయిష్టంగా ఉందని వాదించారు. ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడంలో కూడా సంస్థ ప్రయత్నించలేదని మార్కెట్‌లోకి వదిలారంటూ వాదించారు. దీన్ని ఆస్ట్రాజెనెకా సంస్థ లాయర్లు ఖండించారు. ఈ కరోనా వ్యాక్సిన్‌పై తొలి కేసు వేసిన జామీస్కాట్ భార్య ది టెలిగ్రాఫ్ పత్రికతో మాట్లాడుతూ జామీ పరిస్థితికి ఆస్ట్రాజెనెకా , ఆ సంస్థ తయారు చేసిన వ్యాక్సిన్ మాత్రమే కారమణని వాపోయారు. ఈ లోపాన్ని ప్రపంచమంతా గుర్తించిందని తెలిపారు. ఇప్పుడు వాళ్లు అంగీకరించడానికి మూడేళ్ల సమయం పట్టిందని నిజంగా ఇదో పెద్ద పురోగతిగా అభిప్రాయపడ్డారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

దేశంలో బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఏప్రిల్ నెలలో పరుగులు పెట్టిన పసిడి ధర.. నెల చివరిలో కాస్త స్వల్పంగా తగ్గుతూ వస్తోంది. ఏప్రిల్ 30వ తేదీన పది గ్రాముల బంగారం ధరపై స్వల్పంగా తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.72,590 ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.67,390 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,520 ఉంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.66,690 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,740 ఉంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. ఇక దేశంలో కిలో వెండి ధర రూ.83,900 ఉంది.ఇండియన్ బులియన్ జువెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన ధరలు వివిధ స్వచ్ఛతలతో కూడిన బంగారం ప్రామాణిక ధర గురించి సమాచారాన్ని అందజేస్తాయి. ఈ ధరలన్నీ పన్ను, మేకింగ్ ఛార్జీలకు ముందు ఉంటాయి. కానీ వాటి ధరలలో జీఎస్టీ ఉండదు. ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, పన్నులు కూడా ఉన్నందున బంగారం లేదా వెండి ధరలు ఎక్కువగా ఉంటాయని గుర్తించుకోవాలి. మీరు బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌తో ఎల్లప్పుడూ ధృవీకరించబడిన బంగారాన్ని కొనుగోలు చేయాలి. కొత్త నిబంధన ప్రకారం, ఆధార్ కార్డుపై 12 అంకెల కోడ్ ఉన్నట్లే, బంగారంపై కూడా 6 అంకెల హాల్‌మార్క్ కోడ్ ఉంటుంది. దీన్ని హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ అంటారు.

# లబ్ధిదారుల ఖాతాల్లో పెన్షన్లు జమ

**కాతాలు లేని వారికి ఇంటివద్దే పంపిణీ**

**కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు**

**కాకినాడ, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక భద్రతా పింఛన్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ చేస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు తెలిపారు. ఖాతాల్లో జమ చేసేందుకు అవకాశం లేని వారికి మాత్రం ఇళ్ల వద్దకు పంపిస్తామన్నారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియపై సంబంధిత అధికారులు, సిబ్బందికి మంగళవారం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో 30,729 సామాజిక భద్రతా పింఛన్లకు గాను 23,935 మందికి ఒకటవ తేదీన నేరుగా ఖాతాలోనే జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దివ్యాంగులు, అత్యంత వృద్ధాప్యంలో ఉన్న మిగిలిన 6,794 మంది కీ సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా ఇళ్ల వద్దకే పింఛన్లు అందిస్తామన్నారు. వీలైతే మంగళవారం సాయంత్రానికే ఇళ్ల వద్ద పింఛన్లు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించిన జాబితాలను కూడా సచివాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారు. ఖాతాల్లో పింఛన్ సొమ్ము పడకపోతే ఆందోళన చెందవద్దని మే రెండవ తేదీ నుంచి అటువంటి పింఛన్దారులకు కూడా ఇళ్ల వద్దకు పంపే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పింఛన్దారులు ఎవ్వరూ సచివాలయాలకు వెళ్ళవద్దని కమిషనర్ సూచించారు. సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేయడం లేదన్న విషయాన్ని పింఛన్ లబ్దిదారులు గుర్తించాలని కమిషనర్ కోరారు.

# శ్రామిక శక్తిని క్యాష్ చేసుకుంటున్న పారిశ్రామికవేత్తలు

- ఏటేటా మేడేలు జరుపుకుంటున్నా మారని బతుకులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

ఏటేటా కార్మిక దినోత్సవాలు జరుపుకుంటూ,,మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నా కార్మిక రంగం మాత్రం పురోగతి సాధించడం లేదు. కార్మికుల శ్రమశక్తితో ఎదుగుతున్న వారు వారిని పట్టించుకోవడం లేదు. గతం కన్నా మిన్నగా శ్రమదోపిడీ ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కానవస్తోంది. యాంత్రికయుగం రాకముందు మనిషి గంటలకొద్దీ పనిచేసేవాడు. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. కానీ భారతదేశంలో చికాగో కంటే ముందే, కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. మాదాపూర్‌లోని హైటెక్ సిటీలో విద్యావంతులైన యువత ఈనాడు శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఈనాడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. ఆ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.

# పోలింగ్ విధులపై నేటినుంచి శిక్షణ

**భూపాలపల్లి, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులపై మే 1, 2 ,3 తేదీల్లో ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ తదుపరి పీవో, ఏపీవోలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2న 397 మంది పీఓలు, 425 మంది ఏపీఓలకు, 3న 789 మంది ఓపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. శిక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్?మెంట్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేశ్ మిశ్రా 18 దరఖాస్తులను స్వీకరించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । మే । 01 । 2024



# ఐదేళ్ల పాటు రాష్ట్రంలో రాక్షస పాలన సాగింది






- వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు నష్టపోయారు
- జగన్‌ను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- 40 ఏళ్ల తరవాత రాజకీయంగా కురువలను గుర్తించింది టీడీపీనే
- కురువ సామాజిక వర్గానికి చెందిన సామాన్య వ్యక్తినైన తనకు ఎం.పి టికెట్ ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది
- తనను ఎం.పిగా గెలిపిస్తే ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తా
- పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా
- పత్తికొండ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కే.ఈ శ్యామ్ కుమార్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రంలో ఐదేళ్ళ పాటు రాక్షస పాలన సాగిందని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు ఆరోపించారు.. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండంలోని చుంచు ఎర్రగుడి, సంగాల గ్రామాల్లో పత్తికొండ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కే.ఈ శ్యామ్ కుమార్ తో కలిసి నాగరాజు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్నారు.. ప్రచారాల్లో భాగంగా గ్రామాల్లో పర్యటించిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు..ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించడంలో విఫలం చెందిన జగన్.. తన నియంత పాలనతో అన్ని వర్గాలను కష్టాలపాలు చేసాడని విమర్శించారు..జగన్ పాలనలో విసుగు చెందిన ప్రజలు ఆయనకు శాశ్వతంగా ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.. ఇక 40 ఏళ్లుగా కురువలను రాజకీయంగా ఏ పార్టీ గుర్తించలేదని , మొదటి సారిగా కురువలను గుర్తించి పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీనేనన్నారు.. కురువ సామాజిక వర్గంలో సామాన్య రైతు కుటుంబానికి చెందిన తనకు ఎంపీ సీటు రావడం అదృష్టంగా బావిస్తున్నాన్న నాగరాజు.. తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎంపీ గా గెలిపిస్తే ప్రతి ఎకరానికి సాగు నీరు తీసుకురావడంతో పాటు, చిన్న చిన్న పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తానని స్పష్టం చేశారు..ఈ ప్రచారాల్లో కృష్ణగిరి మండల టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లు దాటితే రూ.4 వేలు పెన్షన్




- 16వ వార్డు స్వామిరెడ్డి నగర్లో టి.జి భరత్ భరోసా యాత్ర
- సమస్యలు మొరపెట్టుకున్న స్థానికులు
- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

**కర్నూలు, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్) :**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లు దాటితే రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని 16వ వార్డు పరిధిలోని స్వామిరెడ్డి నగర్లో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర పేరుతో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. దివ్యాంగుల పింఛన్ 6 వేలకు పెంచుతున్నామని, 100 శాతం అంగవైకల్యం ఉంటే రూ. 15 వేలు అందిస్తామన్నారు. ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రతి పేద కుటుంబాన్ని సంపన్నులుగా మార్చేందుకు తమ తెలుగుదేశం ప్రభుత్వంలో కృషి చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికీ త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. చిన్న మద్య తరహా పరిశ్రమలకు రూ. 10 లక్షల సబ్సిడీ ఇస్తామని చెప్పారు. యువతకు ప్రతి సంవత్సరం 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు తప్పకుండా కృషి చేస్తానని యువతకు భరోసా ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తాను ముందుంటానన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే కర్నూల్లో తాను ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నేతలు రామాంజనేయులు, బాబ్జి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాన్ అక్రిడేషన్ జర్నలిస్టు జాతీయ అధ్యక్షుడు బుద్ధారం మురారికి పెబ్బేరు ప్రెస్ క్లబ్ సన్మానం




- ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- ప్రెస్ క్లబ్బు అధ్యక్షుడు బాలవర్ధన్,, జిల్లా నాజ అధ్యక్షుడు మందడి చిరంజీవి


**పెబ్బేరు, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో మంగళవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ కు రావడం, విలేకరులతో చర్చించడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థ సమర్థవంతంగా, సవ్యంగా కొనసాగాలంటే జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, (నాజా)నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు బుద్ధారం మురాహరి అన్నారు. పెబ్బేరు మండలంలో ఇటీవలే నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు జి.బాలవర్ధన్, ప్రధాన కార్యదర్శి పరుశరాముడు, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు బి.రమేష్,శ్రీనివాసులు మరియు సభ్యులను ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారిని సన్మానించారు.అధ్యక్షుడు బాలవర్ధన్ ప్రెస్ క్లబ్ తరఫున డాక్టర్ బుద్ధారం మురాహరికి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 40, 50 ఏళ్ల జర్నలిజంతో పోల్చుకుంటే నేడు ఎన్నో మార్పులు వచ్చాయన్నారు.రానురాను ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు సోషల్ మీడియా వ్యవస్థ పెరిగిందని చెప్పారు. భవిష్యత్తులో జర్నలిస్టుల పాత్ర ఎలా ఉండాలి.. వార్తలు రాసే సందర్భంలో అంశాన్ని ఎలా తీసుకోవాలి.నిజాయితీగా విషయాన్ని ఉన్నది ఉన్నట్టుగా ఎలా రాయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. తదనంతరం జర్నలిస్ట్ నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి గృహప్రవేశానికి హాజరయ్యారు.కార్యక్రమంలో జర్నలిస్టులు విజయ్ కుమార్, అతిక్ పాష, శివ,గాడిమూడి మన్యం,తరుణ్,ఉమా శంకర్, బోరింగ్ శ్రీనివాసులు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులో అప్పు తీసుకున్న ప్రతి రైతు రెన్యువల్ చేసుకోవాలి

- బ్యాంకు మేనేజర్ కే రామకృష్ణ

**దేవనకొండ, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్) :**



మండల కేంద్రమైన దేవనకొండ ఏపీజీబీ బ్యాంకు నందు 12 గ్రామాలుకు సంబంధించినటువంటి రైతులు బ్యాంకు నందు పంట రుణం తీసుకోవడం జరిగిందని పంట రుణం తీసుకున్నటువంటి ప్రతి రైతు జూన్ మాసం ఆఖరి నాటికి వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని ప్రతి రైతుకు వడ్డీ లేనిరుణం వర్తిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పథకం వర్తిస్తుందని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట రుణమాఫీ పథకాలు వర్తించాలని ఇతర ప్రభుత్వ పథకాలు వర్తించాలని ప్రతి రైతుబ్యాంకు నందు పంట రుణం రెన్యువల్ చేసుకోవాలని దేవనకొండ ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ కే రామకృష్ణ పత్రిక ప్రకటనలో తెలిపారు ప్రతి సంవత్సరం రైతులు బ్యాంకు నందు రెన్యువల్ చేసుకోలేకపోవడం వల్ల 50 పైసలు నుండి రెండు రూపాయల వరకు వడ్డీ పెరుగుతుందని వడ్డీ పెరగకుండా రైతులు జాగ్రత్తపడి వడ్డీ లేని రుణాలు పొందడానికి ప్రతి రైతు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని ఏపీజీపి బ్యాంక్ సంబంధించినటువంటి రైతులు 3000మంది దాకా బ్యాంకు నందు రుణం పొంది ఉన్నారని వీరందరూ అతి రైతు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని ప్రభుత్వ పథకాలు మరియు వడ్డీ లబ్ధి పొందాలని పంట బీమలు పథకం పొందాలని బ్యాంక్ మేనేజర్ కే రామకృష్ణ తెలిపారు.


## గౌతమి విద్యానికేతన్ ఆణిముత్యాలు

**నెక్కొండ, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్) :**



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమి విద్యార్థి హై స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మరోసారి తమ సత్తా చాటారు. నెక్కొండకు చెందిన విద్యార్థి బూరుగుపల్లి సహజల్ యోధన్ శాస్త్రి 9.8 జీపీఏ తో పాఠశాల టాపర్ గా నిలవగా బాదావత్ నూతన్ వర్మ తోకల హర్షిత్ లు 9.7 జిపిఎ సాధించి ద్వితీయ తృతీయ ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ప్రిన్సిపల్ అనంతుల కల్పనలు తెలిపారు, అప్పలరావుపేటకు చెందిన గోనె కృతిక 9.5, నెక్కొండకు చెందిన మహమ్మద్ వహీదా , బోడ రామ్ చరణ్ ,కల్వచర్ల షాబుగ్న లు 9.3 జిపిఏ సాధించినట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు , ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఫలితాల అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించి అభినందించారు. మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెబ్బేర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు




**పెబ్బేర్, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**

పేరు పట్టణ పరిధిలో మోడల్ స్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని, పాఠశాల ప్రిన్సిపల్ రాయిస్ ఫాతిమా తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడాలని ఆదర్శ పాఠశాలలో 97% ఉత్తీర్ణత సాధించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఆదర్శ పాఠశాల పేరును నిలబెట్టినందుకు విద్యార్థులను అభినందించారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల్లో 12 మంది 9.0 పైగా జిపిఏ సాధించారని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.పాఠశాలకు చెందిన,వైశాలి 9.7, వైనమోని పవన లాక్షిని 9.5 హుమేర తస్లిం 9.5 ఈ విద్యార్థినిలు మొదటి రెండవ ర్యాంకుల్లో ఉత్తీర్ణులయ్యారు.

## బిజెపికి తాకట్టు పెట్టిన పార్టీలను ఓడించాలి

**విజయవాడ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ):**

రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టిన పార్టీలను ఓడించాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఇండియా వేదిక పార్లమెంటు అభ్యర్థి వల్లూరు భార్గవ, సెంట్రల్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి చిగురుపాటి బాబురావు ఉమ్మడి ప్రచారం, రోడ్ షో నిర్వహించారు.కండ్రిక సెంటర్ నుండి బయలుదేరిన ఈ యాత్ర రాజీవ్ నగర్, ప్రకాష్ నగర్, శాంతినగర్, వాంబే కాలనీ, సింగనగర్, ÷÷-లఓల్గ÷వర్ బ్రిడ్జి, గవర్నమెంట్ ప్రెస్, ముత్యాలంపాడు, సత్యనారాయణపురం మీదుగా బిఆర్ టి ఎస్ రోడ్డు వరకు జరిగింది. ఈ సందర్భంగా పలు సభల్లో నేతలు మాట్లాడారు. స్థానిక ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## శరవేగంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ

- 60 శాతం పంపిణీ పూర్తి చేసిన బిఎల్వోలు




**నెక్కొండ, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్) :**

మే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల లో ఓటర్లకు ఓటర్ స్లిప్పులను ప్రభుత్వం బిఎల్ఓ ల ద్వారా పంపిణీ చేస్తుంది ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీలలో 54 పోలింగ్ బూత్ లలో బిఎల్వోలు ఇప్పటికే 60% ఓటర్ స్లిప్పులను శరవేగంగా పంపిణీ చేశారని రెవెన్యూ అధికారులు తెలిపారు. 54 బూత్ లలో 23233 మహిళా ఓటర్లు కాగా 22412 పురుష ఓటర్లు మొత్తం మండలంలో 45647 ఓటర్లు ఉన్నారని వీటితోపాటు రెండు ట్రాన్స్ జెండర్స్ ఓటర్లు ఉన్నారని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## క్రైస్తవుల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేసింది: గౌరు చరిత రెడ్డి





**కల్లూరు, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**

పాణ్యం నియోజకవర్గంలోని కర్నూలు 19వ వార్డులో ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ సంఘాలకు చెందిన 250 మంది పాస్టర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని క్రైస్తవుల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, పాస్టర్లు విజయకుమార్ ,రమణ, నాగరాజు, డేవిడ్, ప్రదీప్, రాజేష్ ,నాయక్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, రాయలసీమ విద్యార్థి విభాగం జేసీ అధ్యక్షుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో జోరుగా సాగుతున్న ఇంటింటి ప్రచారం

**దేవనకొండ, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**






దేవనకొండ మండలం లోనీ లక్కందిన్నే గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వచించిన ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షి సోదరుడు బుసినే వెంకటేష్ గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మానిఫెస్టో ప్రజలకు వివరించి తద్వారా పెద ప్రజలు కి అర్హులైన లబ్ది దారులు కి అందరికీ మరింత మంచి జరుగుతుందని దిమా వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం లో కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ మేలు జరింగింది అని అన్నారు. ప్రచార కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ అబ్సర్వర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి, ప్రేమనాథ్ రెడ్డి, కప్పట్రళ్ల దివాకర్ నాయుడు,టపాల శ్రీనివాసులు,లూముంబ,కిట్టు, స్వామి మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్డోన మరియు నగరడోన గ్రామాలలో పర్యటించిన వీరభద్ర గౌడ్





**ఆలూరు ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చిప్పగిరి మండలం బెల్డోన మరియు నగరడోన గ్రామాలలో పర్యటించారు. ముందుగా వీరభద్ర గౌడ్ కి బెల్డోన మరియు నగరడోన మరియు చిప్పగిరి మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికి పెద్దఎత్తున సత్కరించారు. ముఖ్యంగా నగరడోన వైసీపీ నాయకులు కుమార్ రెడ్డి వారి అనుచరులు టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా వీరభద్ర గౌడ మాట్లాడుతూ.. బాబు ని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదంతో మండల కేంద్రంలో ప్రతి ఇంటికి తిరుగుతూ టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమి ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది. ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు. ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపింఛను మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది తమ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు మల్లికార్జున గౌడ్ అలాగే బెల్డోన మరియు నగరడోన టీడీపీ నాయకులు, అలాగే మండల కన్వీనర్ తో పాటు మండల వివిధ గ్రామాల ప్రజలు, టీడీపీ, జనసేన, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు తాలూకా స్థాయిలో ప్రస్తుతం వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు అలాగే నందమూరి, నారా అభిమానులు, బివిజి అభిమానులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

## పేదలకు పెత్తందారులకు జరుగుతున్న యుద్ధంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు





**ఆలూరు, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం నియోజకవర్గం చిప్పగిరి మండలం గుమ్మనూరు బంటనహాళ్ ఏరురు గ్రామంలో మండల కన్వీనర్ మారయ్య అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి మాట్లాడుతూ.... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వ సొంతమన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చామన్న ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి తెలియజేశారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపించామన్న విరుపాక్షి. మే 13న జరిగే పోలింగ్లో పాల్గొని మీరు రెండు సార్లు బటన్ నొక్కి నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా. ఎంపీ అభ్యర్థిగా రామయ్య ని గెలిపించాలని జగనన్న మీకోసం 200 సార్లు బటన్ నొక్కుతాడు. నాకోసం నేను రాజకీయాల్లోకి రాలేదు మీ అందరి బాధలు చూసి గ్రామాల్లో తాగునీటి సాగునీటి దుర్భర పరిస్థితులు చూసి నా మనసు చలించిపోయి నా నియోజకవర్గ ప్రజలకు ఏదైనా చేయాలని తపన తో రాజకీయాల్లోకి వచ్చాను కాబట్టి మీ అందరి బాధ నేను విన్నాను నేనున్నాను. ఈ నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతనేను తీసుకుంటున్నానని మీ అందరి ముందు మాటిస్తున్నాను ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంకుమార్ సేవలు మరువలేనివి



**జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాటమ్ ప్రకాష్**

**పత్తికొండ, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ స్థానిక గ్రంధాలయంలో పత్తికొండ గ్రంధాలయ శాఖ అధికారి రాం కుమార్ మంగళవారం పదవీ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాటం ప్రకాష్,అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్య నారాయణ, డాక్టరు లక్ష్మణ స్వామి హాజరయ్యారు.రాం కుమార్ ను శాలువాలతో,పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ పత్తికొండ గ్రంధాలయ భవన నిర్మాణానికి కృషి చేశారు.పిల్లలు పుస్తక పఠనం కోసం చాల శ్రమించారని అన్నారు.గ్రంధాలయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించడంలో రాం కుమార్ ముందు వరుసలో ఉన్నారు అన్నారు.వారి సేవలు మరువలేనివి అన్నారు.ఈ కార్యక్రమంలోపద్మనాభ మూర్తి, విశ్వనాథ్ రెడ్డి,మురళీ,వెంకటేష్ యాదవ్, సవ్వప్పా గారి ఈరన్న,నాగరత్నమ్మ,మురళీ కృష్ణ,రంగన్న, పోటో గ్రాపర్ కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

బుధవారం । మే । 01 । 2024




# బాబును మళ్ళీ రప్పిద్దాం






- **దేవనకొండ మండలంలో ఊపందుకున్న టిడిపి ఎన్నికల ప్రచారం..**
- **ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, రామచంద్ర నాయుడు, జనసేన పార్టీ తరపున వెంకప్ప**

**దేవనకొండ, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**


దేవనకొండలో ఎన్నికల ప్రచారం లో పాలుగొన్న టీడీపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ మరియు మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు జనసేన పార్టీ తరపు నుంచి వెంకటప్ప కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బాబు ని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదంతో దేవనకొండ మండల కేంద్రంలో ప్రతి ఇంటికి తిరుగుతూ టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమి ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది. ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు. ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపించను మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది తమ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ నాయకులు, దేవనకొండ మండల వివిధ గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రస్తుతం వివిధ హొదాలలో ఉన్న టీడీపీ నాయకులు, అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.

# భారత్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్

- **అబద్ధాలు, ఓటుబ్యాంక్ రాజకీయాలు**
- **బిజెపి పదేళ్లలో దేశం ఎంత అభివృద్ధి**
- **రాష్ట్రంలో బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం**
- **డబుల్ ఆర్ ట్యాక్స్‌తో కాంగ్రెస్ వసూళ్లు**
- **మరోమారు బిజెపికి ఓటేస్తే మరింత అభివృద్ధి**
- **మెదక్ ప్రచారంలో ప్రధాని మోడీ పిలుపు**

**మెదక్,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ):**

తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఎన్నికల వేడి కొనసాగుతూనే ఉంది. ఎన్నికలకు మరికొన్ని రోజులే సమయం ఉండటంతో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచేశాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేశారు. తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి నేతలు తెలంగాణలో వాలిపోతున్నారు. ఇప్పటికే కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా.. తాజాగా మోదీ విచ్చేశారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ భారత్‌ను కాంగ్రెస్ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని ఆరోపించారు. భాజపా ఎన్నికల ప్రచారంలో మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించారు. ‘ కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో, పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో అందరూ చూశారు. కాంగ్రెస్ ఎప్పుడూ అబద్దాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు, అవినీతి చేస్తుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచ సూత్రాలతో పాలన చేస్తుంది. ఆ పంచ సూత్రాలు.. అవినీతి, అబద్దాలు, మాఫియా, కుటుంబ పాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావాలని ఆ పార్టీ చూస్తోంది. ఆర్ఆర్ఆర్ సినిమా సూపర్ హిట్ అయిన సంగతి మీ అందరికీ తెలుసు. ఈరోజు తెలంగాణలో డబుల్ 'ఆర్' ట్యాక్స్‌పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వ్యాపారులు, గుత్తేదార్లు దొడ్డిదారిలో ఈ ట్యాక్స్ కడుతున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా వల్ల ప్రపంచమంతా గర్వపడితే.. డబుల్ ఆర్ ట్యాక్స్‌తో దేశం సిగ్గుపడుతోంది. పారిశ్రామిక వేత్తల నుంచి వసూలు చేస్తున్న ఆర్ఆర్ ట్యాక్స్‌తో దిల్లీకి కప్పం కడుతున్నారు. గతంలో భారాస ఎలా అవినీతికి పాల్పడి తెలంగాణను దోచుకుందో.. ఇప్పుడు కాంగ్రెస్ అదే పని చేస్తోంది. దీనికి అడ్డుకట్ట పడాలంటే భాజపా అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పొరపాటున కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మన వారసత్వ సంపద నుంచి కొత్త ట్యాక్స్ వసూలు చేస్తామంటున్నారు. తల్లిదండ్రులు సంపాదించిన దాంట్లో నుంచి 55శాతం ఆస్తి మన పిల్లలకు దక్కకుండా కాజేసేందుకు కుట్రలు పన్నుతోంది. ఇలాంటి భయానక నిర్ణయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాళేశ్వరం అతిపెద్ద కుంభకోణం. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారాస దోచుకుందని అప్పుడు ప్రతిపక్షంలోఉన్న కాంగ్రెస్ ఆరోపించింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ భారాసను కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. అవినీతిలో ఈ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. రైతులను భగవత్ స్వరూపులుగా భాజపా చూస్తోంది. తెలంగాణలో 100 రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి కాంగ్రెస్ రైతులను మోసం చేసింది. వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామన్న ఆ పార్టీ హామీ నెరవేరలేదు. పేదలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలని కాంగ్రెస్ చూస్తోంది. హైదరాబాద్‌లో పండుగలు జరుపుకోవాలంటే ఎన్నో ఆంక్షలు. ఓ వర్గం వారి ఓట్ల కోసం మిగతవావారిని ఇబ్బంది పెడుతున్నారు. తెలంగాణను మొన్నటి వరకు భారాస దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది. అయోధ్యలో రామమందిరం 500 ఏళ్ల భారతీయుల స్వప్నం. దిల్లీలో పటిష్ఠమైన ప్రభుత్వం లేక ఇన్నాళ్లూ ఆకల సాకారం కాలేదు. మీ అందరి సహకారంతో, మీరు వేసిన ఓటుతో అయోధ్యలో భవ్యమైన దివ్యమందిరం నిర్మాణం సాధ్యమైంది. మీరు వేసే ఒక్కొక్క ఓటుతో మీ కలలు సాకారం చేస్తాం అని అన్నారు. ఉమ్మడి ఏపీలో 2004-09లో రికార్డు స్థాయిలో కాంగ్రెస్ ఎంపీలను గెలిపించారు. కానీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను ఆ పార్టీ ఏవిధంగా కాలరాసిందో కళ్లారా చూశారు. తెలంగాణలో పెద్ద సంఖ్యలో ఉన్న లింగాయత్, మరాఠాలకు కాంగ్రెస్ న్యాయం చేయలేదు. 26 బీసీ కులాలను కేంద్ర జాబితాలో చేర్చకుండా రాత్రికి రాత్రి ముస్లింలను ఓబీసీ జాబితాలో చేర్చింది. ఎస్సీ వర్గీకరణకు నేను అనుకూలం కేంద్రంలో భాజపా అధికారంలోకి వస్తేనే ప్రజల సంపదకు రక్షణ. అత్యయిక పరిస్థితి విధించిన చరిత్ర కాంగ్రెస్‌ది. రాజ్యాంగంలో మతపరమైన రిజర్వేషన్లకు తావులేదు. రాజ్యాంగం అంటే విత్ర గ్రంథంగా భావిస్తాం. రాజ్యాంగంపై, అంబేడ్కర్‌పై కాంగ్రెస్‌కు గౌరవం లేదు. తొలి ప్రధాని నెహ్రూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తే.. ఇందిరగాంధీ తూట్లు పొడిచారు. రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడింది భాజపా మాత్రమే‘ అని ప్రధాని మోదీ వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి అగ్రనేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, పార్టీ అభ్యర్థులు బిబి పాటిల్, రఘునందన్ రావులు పాల్గొన్నారు.



# రాముడి పేరుతో బిజెపి రాజకీయం

**రాముడు అందరివాడు**

**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేవుడిపేరుతో రాజకీయం చేయడం తగదన్నారు. దేవుడు అందరివ ఆడని, బిజెపి మాత్రం రాజకీయాలకు వాడుకుటంఉందని అన్నారు. తెలంగాణకు మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. సీతారాముల కళ్యాణం చేసిన తర్వాత అక్షింతలు ఇస్తామని.. కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షింతలు పంచారని చెప్పారు. రాముడిని బీజేపీ అవమానించిందని మండిపడ్డారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రేగొండ జనజాతర భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్, బీజేపీలపై రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉద్యమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కరీంనగర్ అండగా నిలబడ్డిందని తెలిపారు. కరీంనగర్ ప్రజలను కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. సెమీ ÷నైల్లో కేసీఆర్‌ను ఓడించాం.÷నైల్లో గుజరాత్ గులాములను ఓడిస్తామని చెప్పారు. మోదీ తెలంగాణకు ఇచ్చింది ఏం లేదని.. బండి సంజయ్ రాష్ట్రానికి తెచ్చింది ఏం లేదన్నారు. తెలంగాణను మోదీ అవమాని స్తుంటే..బండి సైలెంట్‌గా ఉన్నారని ధ్వజమెత్తారు. గుండు, అరగుండును గెలిపిస్తే.. ఏం చేశారని ప్రశ్నించారు. నిజామాబాద్, కరీంనగర్ బీజేపీ ఎంపీలు నాటకాలు ఆడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## పత్తికొండ శాఖ గ్రంథాలయంలో "మహాకవి శ్రీశ్రీ అంతరాత్మ" పుస్తకావిష్కరణ



**పత్తికొండ, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ స్థానిక గ్రంథాలయం లో కమలా కళా నికేతన్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ సభ జరిగింది. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షతన,కవి రచయిత సవ్వప్ప గారి ఈరన్న రచించిన పుస్తకం "మహాకవి శ్రీశ్రీ అంతరాత్మ ".ఈ పుస్తకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాటం ప్రకాష్ ఆవిష్కరించారు.మొదట రిటైర్డ్ రెవెన్యూ అధికారి పద్మనాభ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేయగా,తెలుగు ఉపాధ్యాయులు హెూసూరు వెంకటేష్ యాదవ్ పుస్తకాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సాంప్రదాయ సాహిత్యాన్ని మలుపు తిప్పిన కవి శ్రీ శ్రీ అన్నారు.తనసాహిత్యంలో కష్టజీవుల కన్నీళ్లను,ఈతి బాధలను ,వారి బతుకులను,వ్యధలను చిత్రీకరించారు.సాహిత్యం సమాజ హితాన్ని కోరుకుంటుంది. అభ్యుదయ భావాలతో కవిత్వ రాసిన మహా కవి శ్రీ శ్రీ అన్నారు.అలాంటి మహా కవి శ్రీ శ్రీ నీ గురించి రాయడం వలన ఆయన జన్మ సార్థకం అయ్యింది అన్నారు.ఇది ఆయన యొక్క 70 వ పుస్తకం అన్నారు.ఈరన్న గారు 100 పుస్తకాలు రాసి మన జిల్లాకే వన్నె తెస్తారని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమలో పురోహితులు మురళీ కృష్ణ,రంగన్న,లైబ్రేరియన్ రాంకుమార్,మురళీ,విశ్వనాథ్ రెడ్డి,నాగరత్నమ్మ పాల్గొన్నారు.

## ట్రాక్టర్లతో స్వాగతం పలికిన బి. సెంటర్ గ్రామస్తులు





**దేవనకొండ, ఏప్రిల్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలం లోనీ బి సెంటర్ గ్రామంలో ఆలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షి సోదరుడులిబుసినే వెంకటేష్ గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరల ప్రతి ఇంటికి చేరాలంటే మన అభ్యర్థి గారిని బుసినే విరుపాక్షి గారికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తండ్రిని కాపాడబోయి బాలిక మృతి

**ములుగు :** కండ్లముందే కన్నతండ్రి నదిలో మునిగిపోతున్న తండ్రిని కాపాడబోయి కూతురు మరణించింది. గుండెలను పిండివేసే ఈ విషాదకర సంఘటన ములుగుజిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ములుగు జిల్లా మంగపేట మండలంలో కమలాపురానికి చెందిన నిఖిత సమీపంలోని గోదావరి నది వద్దకు తండ్రితో వెళ్లింది. అయితే తండ్రి సరదాగా స్నానం చేసేందుకు గోదావరిలో దిగాడు. లోతు ఎక్కువగా ఉండడంతో ఈతరాక మునిగిపోతుండగా ఒడ్డున ఉన్న కుమార్తె చేయి అందించి బయటకు లాగింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## మంత్రాల నెపంతో తండ్రిపై కానిస్టేబుల్ దాడి

- **క్షతగాత్రుడి ఆస్పత్రికి తరలింపు**

**నిజామాబాద్, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

ఉన్నత చదువులు చదివి బాధ్యతాయుతమైన ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న కానిస్టేబుల్‌కు బుద్ధి గడ్డితింది. అజ్ఞానంతో కళ్లు మూసుకుపోయాయి. మూఢ నమ్మకాలపై ప్రజలకు కళ్లు తెరిపించాల్సిన కానిస్టేబులే మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో సొంత తండ్రిపై దాడి చేసిన అమానవీయ సంఘటన నిజామాబాద్ జిల్లా ధర్‌పల్లి మండలం ఎన్టీఆర్ నగర్ కాలనీలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన బుచ్చన్న కొడుకు రాజేందర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. కాగా, తనపై మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో తండ్రి బుచ్చన్నపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. కుటుంబ సభ్యులు అడ్డుకొని క్షతగాత్రుడిని హాస్పిటల్‌కు తరలించారు. రాజేందర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నిందితుడు ప్రస్తుతం భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

## కలెక్టరేట్ ముందు రైతుల ఆందోళన

- **ధాన్యంతో వచ్చి నిరసనలు**

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కోనుగోలు చేయకపోవడంతో రైతన్నలు ఆగ్రహం చెందారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు రోడ్డుపైనే ధాన్యం పోసి తమ నిరసన తెలిపారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వలిగొండ మండలం రైతులు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ట్రాక్టర్లలో ధాన్యం తీసుకొచ్చి, రోడ్డుపై పోసి నిరసన(ఈజీసపĮసబ టఠజీసనిజీ) తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారం రోజులైనా ధాన్యం కొంటలేరని రాస్తారోకో చేపట్టారు. రైతుల ఆందోళనతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. కొనుగోళ్లు చేపట్టే వరకు ఆందోళన విరమించమని రైతులు స్పష్టం చేశారు.

## జనసేన గ్లాసు గుర్తు కేటాయింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

జనసేన గ్లాసు గుర్తును ఇండిపెండెంట్‌లకు కేటాయించడంపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. అలాగే మే నెలలో పెన్షన్‌కు సంబంధించిన అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోవడంపైనా సీఈసీకి మాజీ ఎంపీ ఫిర్యాదు చేశారు. అనంతరం కనకమేడల మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేస్తుందని తెలిపారు. జనసేన పోటీ చేస్తున్న చోట స్వాతంత్ర అభ్యర్థులకు కూడా గ్లాస్ గుర్తును కేటాయించారని చెప్పారు. వైసీపీ నేతలు కావాలనే కొన్ని చోట్ల ఇండిపెండెంట్‌లతో పోటీ చేయిస్తున్నారని ఆరోపించారు. జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట కొంతమందితో నామినేషన్ వేయించారన్నారు. కొన్ని చోట్ల గ్లాస్ గుర్తును ఇండిపెండెంట్స్‌కు కేటాయించేలా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వ్యవహరించారన్నారు. కొందరు రిటర్నింగ్ అధికారులు వైసీపీకి అనుకూలంగా మారారని విమర్శించారు. ఓటర్లలో వైసీపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని.. దాని ద్వారా లబ్ది పొందాలని వైసీపీ చూస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల అధికారులు సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో గ్లాస్ గుర్తును వేరే వారికి కూడా కేటాయించారన్నారు. జనసేన పోటీ చేయని చోట టీడీపీకి నష్టం చేసే విధంగా గ్లాస్ గుర్తుకు ఓటు వేసే విధంగా సింబల్ కేటాయించేలా వైసీపీ వ్యవహరించిందని వెల్లడించారు. పెన్షనర్లకు డబ్బులు ఇంటి వద్ద ఇవ్వకుండా వారిని తిప్పుతున్నారన్నారు. ఎన్నికల సంఘం గతంలో ఇంటి వద్దకే పెన్షన్లు పంపించాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. మేలో ఇచ్చే పెన్షన్ అంశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. పెన్షన్ దారులను ఇబ్బందికి గురి చేసే విధంగా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పెన్షనర్లను రెచ్చగొట్టి ఓట్లు పొందాలని జగన్ చూస్తున్నారన్నారు. చీఫ్ సెక్రటరీ నుంచి అందరూ వైసీపీ గెలవాలని కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. కొందరు అధికారులు వైసీపీకి సపోర్ట్‌గా భక్తి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈసీపై జగన్ ఒత్తిడి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్ ఎలక్షన్ కమిషన్‌ను పక్కదారి పట్టిస్తున్నారని కనకమేడల రవీంద్ర కుమార్ వ్యాఖ్యలు చేశారు.

## గేమింగ్ స్థావరంపై దాడి

**9మంది అరెస్ట్..62వేలు స్వాధీనం**

**హైదరాబాద్, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్ లో గేమింగ్ స్థావరాన్ని మాదాపూర్ ఎస్ఓటి బృందం గుట్టు రట్టు చేసింది. ఖాజాగూడలో లేడి డాన్ మాధవి నిర్వహిస్తున్న గేమింగ్ స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. గేమింగ్ ఆడుతున్న 9 మంది అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుండి 62 వేల నగదు, 11 మొబైల్ ఫోన్లు, 5 సెట్స్ ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. గేమింగ్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ లో వ్యాపారస్తులే టా÷-గ్గ్÷ట్ చేసుకొని ఆమె గేమింగ్ నడుపుతోంది. వ్యాపారస్తులకు లేడి కిలాడీ వల వేసి గేమింగ్ ఆటలోకి దింపుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు మూడు ముక్కలాట గేమింగ్ రన్ చేస్తోంది. ఒక్కొక్క ఆట కు వేయి రూపాయలు వసూలు చేయడంతో వ్యాపారస్తులు లక్షలు పోగొట్టుకుంటున్నారు. గేమింగ్ తో పాటు ఆట, పాటతో వ్యాపారస్తులను మత్తులో ముంచుతుందని పోలీసులు వెల్లడించారు.

# ప్రజలపై వరాల జల్లు కురిపించిన ఉమ్మడి మేనిఫెస్టో









- **అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణం**
- **మహిళలు, బిసిలు లక్ష్యంగా వరాల ప్రకటన**
- **ఇంటింటికీ రక్షిత మంచినీటి సౌకర్యం**
- **ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు**
- **మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం**
- **ప్రతి మహిళకు 1500 ఆర్థిక సాయం**
- **నిరుద్యోగుల కోసం స్కిల్ సెంటర్ల ఏర్పాటు**
- **అంకుర పరిశ్రమలకు పదిలక్షల సాయం**
- **మెగా డిఎస్సీతో పాటు..ఏటా జాబ్ కేలండర్**
- **దామాషా ప్రకారం బీసీ కులాల కార్పొరేషన్లు**
- **హజ్ యాత్రకు లక్ష రూపాయాల ఆర్థిక సాయం**
- **స్వయం ఉపాధి కోసం ఏటా పదివేల కోట్లు**
- **నిరుద్యోగ యువతకు ఉద్యోగ భృతి**
- **మేనిఫెస్టో మేరకు నడుచుకుంటామన్న చంద్రబాబు**

**అమరావతి, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ కూటమి మేనిఫెస్టో విడుదలైంది. రాష్ట్రంలో మహిళలపై వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే ఇవి చేస్తామంటూ ఆడబిడ్డల కోసం అదిరిపోయే స్కీమ్స్ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించారు. ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా ఈ పథకాలను ప్రకటించారు. తెదేపా-భాజపా-జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సిద్దార్థ్‌నాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కూటమిగా జట్టు కట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొచ్చినట్లు చెప్పారు. మ్యానిఫెస్టో అమలుకు కేంద్రం సహకారం మెండుగా ఉంటుందని పేర్కొన్నారు. రేపటి ఆకాంక్షలను సాకారం చేసే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు.' పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచారు. ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశారు. వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేశారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు మళ్లించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, విధ్వంస పాలనను సాగనంపేందుకు కూటమి ముందుకొచ్చింది' అని పవన్ తెలిపారు. ఎన్నికల్లో కూటమిగా పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ తన మేనిఫెస్టోను విడుదల చేసింది. సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ఐదేళ్లు ప్రజలకు ఏం చేయబోతున్నారో మేనిఫెస్టో ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఇప్పటికే టీడీపీ సూపర్ 6 పేరుతో కొన్ని పథకాలను ప్రకటించింది. ఇప్పుడు వాటికి మరిన్ని జోడించి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. మహా కూటమి ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి. ఇంటింటికీ రక్షిత మంచినీరు. రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ఎవరికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి స్కిల్స్ అవసరం. ఎలాంటి స్కిల్స్ నేరుచ్చుంటే ఉద్యోగాలు వస్తాయనేది చెప్పడానికి చిన్నతరహా, అంకుర సంస్థలకుప్రాజెక్టు వ్యవయంలో పది లక్షల సబ్సిడీ. పది శాతం ఈడబ్ల్యూఎస్ అమలు .అమరావతి నిర్మాణం ప్రారంభం .మెగా డీఎస్సీతో పాటు, ప్రతి ఏటా జాబ్ కేలండర్. పరిశ్రమలకు అనుకూలంగా పాలసీలు క్రీడలను ప్రోత్సహిస్తాం .డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు,బీసీ డిక్లరేషన్ ,50 ఏళ్లకే నెలకు నాలుగవేల రూపాయలు పింఛన్లు, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షా 50 వేలు కోట్లు ఖర్చు స్థానిక సంస్థల నామినేటెడ్ పోస్టుల్లో 34 శాతం రిజర్వేషన్ అమలు ..చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ రావడానికి కృషి చేస్తాం, బీసీ కులాల దామాషా ప్రకారం కార్పొరేషన్లు పెట్టి నిధులు ఇస్తాం .స్వయం ఉపాధి కోసం ప్రతి ఏటా పదివేల కోట్లు ఖర్చు పెడతాం వంటి హామీలను పొందు పరిచారు. ఆదరణ కింద ఐదు వేల కోట్లు ఖర్చు- ఆధునిక పనిముట్లు అప్పగింత ..వారసత్వ వృత్తిపై ఆధార పడే వాళ్లకు ఇన్సూరెన్స్ పెట్టి ఎక్కువ రుణాలు ఆధునీకరణలో వారిని ఇన్వాల్వ్ చేస్తాం .చేనేత పరిశ్రమకు ఇబ్బందుల్లో ఉన్నవాళ్లు పవర్ లూమ్స్‌కు ఐదు వందల యూనిట్లు, హ్యాండ్‌లూమ్స్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇబ్బందుల్లో ఉన్న చేనేత కుటుంబాలకు ఏడాదికి 24000 రూపాయలు ఆర్థిక సాయం .దేవాలయాల్లో పని చేస్తున్న నాయినబ్రాహ్మణులకు గౌరవేతనంగా 25000, షాపులకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితం గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు. వ్డడెర్లకు క్వారీల్లో 15 రిజర్వేషన్ ఇస్తాం. రాయల్టీ, సీన్రీ ఛార్జీల్లో మినహాయింపు. రజక, దోబీ ఘాట్ల నిర్మాణానికి ప్రోత్సాహకాలు, దోబీ ఘాట్ల కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మత్స్యకారులకు వేట విరామ సమయంలో 20 వేల ఆర్థిక సాయం చేస్తాం. 217 జీవో రద్దు, కొత్త బోట్లు, ఉన్న బోట్ల మరమ్మతులు చేపించడం .స్వర్ణకారుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ అతి దారుణంగా చనిపోయిన కేసులు రీ ఓపెన్ చేసి నిందితులను కఠినంగా శిక్షిస్తాం అని హామీ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలకు పది లక్షల వరకు వడ్డీలేని రుణాలు .ఉద్యోగాలు చేసే మహిళల కోసం హాస్టల్స్ చదువు ఆపేసిన మహిళలకు 'కలలకు రెక్కలు' పేరుతో వడ్డీలేని రుణాలు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ వచ్చేలోపు ఇంటీరియం రిలీఫ్, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు ఇచ్చేలా వ్యవస్థలు సరిదిద్దుతాం సీపీఎస్‌పై సమీక్ష చేసి సమస్య పరిష్కారం.వంలటీర్లకు పదివేల గౌరవేతనం. రాపు సంక్షేమ కోసం 15వేల కోట్లు ఖర్చు, కాపు యువతకు, మహిళలు స్వయం ఉపాధి కోసం ప్రయత్నాలు. అగ్రవర్ణాల్లో ఉన్న పేదల ఉన్నతి కోసం ప్రయత్నాలు. ఏప్రిల్ నుంచి వృద్ధులకు 4000 పింఛన్లు,దివ్యాంగులకు ఆరువేలు చూపు పూర్తిగా లేని వారికి 15 వేల రూపాయల పింఛన్, కిడ్నీ, తలసేమియా వ్యాధిగ్రస్తులకు 10వేల పింఛన్, భూమిలేని పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల భూమి ఇచ్చి ఇల్లు నిర్మాణం చేస్తామని అన్నారు. ముస్లింలకు వరాలు .50 ఏళ్లకి పింఛన్. ఈద్గాలు, ఖబరిస్తాన్‌ల కోసం స్థలాలు విజయవాడ సమీపంలో హజ్ హౌస్ నిర్మాణం. నూర్ బాషా కార్పొరేషన్‌కు ఏటా 100 కోట్లు మైనార్టీ ్గ÷నాన్స్ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల వరకు వడ్డీలేని రుణాలు .ఇమామ్‌లకు పదివేలు, మౌజామ్‌లకు ఐదు వేలు గౌరవేతనం . అర్హత ఉన్న ఇమామ్‌లకు ప్రభుత్వ ఖాజీలుగా నియామకం మసీదుల నిర్వహణకు నెల ఐదువేల ఆర్థిక సాయం. హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ముస్లింకు లక్ష రూపాయల ఆర్థిక సాయం .ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య బీమా వంటి పథకాలను ప్రకటించారు. గతేడాది మహానాడు వేదికగా టీడీపీ అధినేత సూపర్ 6 పేరుతో ఆరు పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్‌లు, యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, 3000 వేల నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల తల్లలకు 15000 నగదు, ప్రతి రైతుకు ఏటా 20,000 ఆర్థిక సాయం, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఇప్పటికే ప్రకటించారు. వీటితోపాటు మేగా డీఎస్సీ ఇతర హామీలు ఉండనే ఉన్నాయి. వీటన్నింటికీ ఇప్పుడు ప్రకటించిన హామీలు అదనం. వివిధ సభల్లో పాల్గొన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ పలు హామీలు ఇచ్చారు. వాటిని ఓసారి పరిశీలిస్తే... ఎన్నికైన తర్వాత మొదటి సంతకం మెగా డీఎస్సీపై పెడతామన్నారు. వృద్ధాప్య పెన్షన్ 4000కు పెంచుతామన్నారు. దివ్యాంగుల పెన్షన్ 6000 ఇస్తామన్నారు. వలంటీర్లకు గౌరవ వేతనం నెలకు 10,000 చొప్పున ఇస్తామన్నారు. ఉచిత ఇసుక ఇవ్వడం, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, భూ హక్కు చట్టం రద్దు, ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్, బీసీ రక్షణ చట్టం, చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500యూనిట్ల విద్యుత్ ఫ్రీ, పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం, పెళ్లి కానుక 1,00,000 ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం.? తల్లికి వందనం పథకం కింద ఒక్కో బిడ్డకు రూ. 15 వేలు. అలాగే నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి. డ్వాక్రా మహిళలకు రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. ఆడపిల్లల విద్యకు కలలకు రెక్కలు పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే మ్యానిఫెస్టోను మీ ముందు పెట్టాం. తెదేపా, భాజపా, జనసేన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి' అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కూటమి మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. 'పథకాలకు ఎక్కడినుంచి నిధులు వస్తాయని అంటున్నారు. జగన్ ఎక్కడి నుంచి తెచ్చారు.. సాక్షి నుంచి తెచ్చారా? భారతి సిమెంట్ అమ్మి తెచ్చారా? 2019లో వనరులు సమర్థవంతంగా వినియోగించుకొని సంపద సృష్టించాం. ఆరోజు వచ్చిన కియా మోటార్స్ ఉదాహరణగా తీసుకోండి. గొల్లపల్లి రిజర్వాయర్ కట్టి కియా మోటార్స్ ఏర్పాటు చేశాం. ఇప్పటివరకు 12 లక్షల కార్లు ఉత్పత్తి అయి ప్రపంచం మొత్తం తిరుగుతున్నాయి. 12వేల మంది ప్రత్యక్షంగా పనిచేస్తున్నారు. దాదాపు 30వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. ప్రభుత్వానికి ఏడాదికి రూ.వెయ్యి కోట్ల ఆదాయం వస్తోంది. ఆ డబ్బులతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఈ ఐదేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? అని ప్రశ్నించారు. అమరావతిలో రూ.3 లక్షల కోట్ల ప్రజల ఆస్తి ఆవిరి అయిపోయింది. వైకాపా వచ్చాక రూ.13 లక్షల కోట్లు అప్పు చేశారు. దానికి వడ్డీ కట్టాలి. వైకాపా అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, విధ్వంసం వల్ల రాష్ట్రం సర్వనాశనమైంది. 1994- 1995లో ఉమ్మడి రాష్ట్రంలో మూడు నెలలకు ఓసారి జీతాలిచ్చే పరిస్థితి ఉండేది. సంపద సృష్టించాం.. ప్రజల ఆదాయం పెంచాం. 2004 కల్లా మిగులు బడ్జెట్ తెచ్చాం. మూడు పార్టీలకు కమిట్‌మెంట్ ఉంది. అందరూ కలిసి జగన్‌ను బస్ డ్రైవర్ సీట్లో కూర్చోబెట్టారు. కానీ, రివర్స్‌లో వెళ్లాడు. డ్రైవింగ్ రానివారు రివర్స్‌లో వెళ్తే ఏమవుతుందో ఈ రాష్ట్రంలో అదే జరిగింది. బుద్ధి ఉన్నవారు ఎవరైనా రివర్స్ టెండరింగ్ పెడతారా? కమిట్ మెంట్ లేని రాజకీయాలతో ఈ రాష్ట్రం నాశనమైంది. రాష్ట్ర విభజన సమయంలో మనకు, తెలంగాణకు తలసరి ఆదాయంలో తేడా రూ.35వేలు. నేను ఐదేళ్లు కష్టపడి రూ.27వేలకు తగ్గించా. అక్కడ జనాభా తక్కువ.. ఆదాయం ఎక్కువ. ఇక్కడ జనాభా ఎక్కువ.. ఆదాయం తక్కువ. తలసరి ఆదాయం పెంచాలంటే చాలా ఎఫర్ట్ పెట్టాలి. ఇప్పుడు తెలంగాణకు మనకు తలసరి ఆదాయంలో తేడా రూ.45 వేలకు చేరింది. ప్రజలకు ఆదాయం లేకపోతే ప్రభుత్వానికి ఎక్కడి నుంచి వస్తుంది. సంపద సృష్టించడం.. పేదలకు పంచడం మాకు తెలుసు' అని చంద్రబాబు వివరించారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

బుధవారం । మే । 01 । 2024




# కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

- రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగింపు
- ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా
- రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి
- మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. '400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేసారు. నాతోపాటు మా పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్యమంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు' అని అమిత్ షా అన్నారు. తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫేక్ వీడియోలతో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఎప్పుడైనా..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రక్షించేది బీజేపీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చేది కూడా బీజేపీనే అని చెప్పారు. ఇదే విషయాన్ని తాను గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి కూడా చెప్పినట్లుగా అమిత్ షా గుర్తుచేశారు. గౌహతిలో విలేకరుల సమావేశంలో అమిత్ షా ఈ కామెంట్స్ చేశారు. 2023లో హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన వీడియోను ఎడిట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. అందులో అమిత్ షా.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడినట్లుగా ఉంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను కేంద్ర హోంశాఖ సీరియస్ గా తీసుకుంది. హైదరాబాద్ తో పాటుగా పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై స్పందించారు. 'దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అది ఆ రాష్ట్ర శాంతిభద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది' అని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నియోజకవర్గాలైన అమేఠీ, రాయబరేలీలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పోటీ గురించి అడగ్గా..'వారు బరిలో ఉంటారా? లేదా? అనేది తెలీదు. అయితే వారిలో గందరగోళం చూస్తుంటే.. ఆత్మవిశ్వాసం లేనట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు సొంత సీట్లను వదిలిపారిపోయిన పరిస్థితి ఉందని తెలిపారు.

# కర్నాటకలో జెడిఎస్ సంచలన నిర్ణయం

- లైగింక ఆరోపణలపై రేవణ్ణ సస్పెన్షన్
- సిట్ విచారణను స్వాగతించిన కుమారస్వామి
- నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్

**బెంగళూరు, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఇదిలా ఉంటే..ఈ పరిణామానికి ముందు ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. ఈ వివాదం వెనక కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియోల్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా.. అవి అతడివేనన్న ఆధారం ఏంటి.. అయినా సరే నైతికత ఆధారంగా చర్యలు ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేస్తోందన్న మాజీ సీఎం.. వీడియో క్లిప్పులు ఉన్న పెన్‌డ్రైవ్‌లు ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు పంపిణీ చేశారనే విషయాలపైనా దర్యాప్తు సాగాలన్నారు. 'అసలు ఈ వీడియోల వెనక ఉన్నది ఎవరు? వారు స్త్రీల పరిరక్షకులా అలాగే తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు' అని అన్నారు. ప్రజ్వల్‌పై అభియోగాలు వాస్తవమని తేలితే చట్టప్రకారం శిక్ష తప్పదని గతంలో వెల్లడించారు. కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ప్రస్తావించిన ఆయన.. భాజపాకు, ప్రధాని మోదీకి ఈ కేసుతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఇక దేవేగౌడకు, తనకూ ఈ కేసుతో ఎటువంటి సంబంధం లేదన్నారు. అయితే మహిళలతో అసభ్యకర వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రజ్వల్‌కు పార్టీ షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. 'ప్రజ్వల్ రేవణ్ణపై సిట్ దర్యాప్తును స్వాగతిస్తున్నాం. సిట్ విచారణ పూర్తయ్యే వరకు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మా పార్టీ జాతీయ అధ్యక్షుడికి సిఫార్సు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని జేడీ(ఎస్) కోర్ కమిటీ అధ్యక్షుడు జీటీ దేవెగౌడ తెలిపారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకమని పార్టీ పార్టీ అధినేత హెచ్‌డి కుమారస్వామి అన్నారు. ప్రస్తుతానికి ప్రజ్వల్ రేవణ్ణను సస్పెండ్ చేశామని. సిట్ విచారణ పూర్తయిన తర్వాత నిందితుడు అని తేలితే.. పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని ప్రకటించారు. మరోవైపు తన కొడుకు ప్రజ్వల్ రేవణ్ణతో పాటు తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని జేడీఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హెచ్ డీ రేవణ్ణ అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అభియోగాలు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. రేవణ్ణతో పాటు ఆయన తనయుడు ప్రజ్వల్ రేవణ్ణ వందలాది మంది మహిళలను లైంగికంగా వేధించినట్టు అనేక వీడియోలు బయటికొచ్చాయి. దీనిపై రేవణ్ణ విలేకర్లతో మాట్లాడారు. 'చట్టపరంగా దీనిని ఎదుర్కొంటాం. ఆ వీడియోలన్ని నాలుగైదేండ్ల క్రితం నాటివి. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా వాటిని బయట పెట్టారు. చట్టప్రకారం వారిని చర్యలు తీసుకోనివ్వండి'అని పేర్కొన్నారు.

# ఉమ్మడి మేనిఫెస్టోలో మోడీ ఫోటో ఎందుకు లేదు

- ఢిల్లీ నుంచి ఫోన్ కాల్ రావడంతో తొలగింపు
- బిజెపి బలవంతపు మద్దతు ఇస్తోందని గుర్తించాలి
- బాబును బిజెపి నమ్మడం లేదని తెలుసుకోండి
- మేనిఫెస్టోలను అమలు చేసే ధైర్యం బాబుకు లేదు
- అందరినీ మోసం చేయడమే బాబు లక్ష్యం
- ప్రచారంలో సిఎం జగన్ విసుర్లు

**అన్నమయ్య, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

టీడీపీ, జనసేన మేనిఫెస్టోపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హామీలన్నీ మోసమేనని బీజేపీ వైఖరితో అర్థమైందన్నారు. టీడీపీ, జనసేన మేనిఫెస్టోలో తమ ఫోటో వద్దని బీజేపీ గట్టిగా చెప్పిందని పేర్కొన్నారు. బాబు డిక్లేర్ చేసిన మేనిఫెస్టోలో మోదీ ఫోటో పెట్టొద్దని బీజేపీ తేల్చేసిందన్నారు. ముగ్గురు కూటమిలో ఉండి ముగ్గురు ఫోటోలను మేనిఫెస్టోలో పెట్టుకునే పరిస్థితి చంద్రబాబుకు లేదని ఎద్దేవా చేశారు. అవ్వాతాతలకు ఇంటివద్దకే అందే పెన్షన్‌ను ఆపిన దుర్మార్గుడు చంద్రబాబని ధ్వజమెత్తారు. మీ బిడ్డకు మంచి పేరు వస్తుందనే బాబు పెన్షన్లను అడ్డుకున్నాడని మండిపడ్డారు. తన మనిషిని నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించి పనెన్షన్‌ను అడ్డుకున్నాడని.. ప్రజల్లో వ్యతిరేకత రావడంతో తన కుట్రలను మనపై నెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు.. రాబోయే అయిదేళ్ల భవిష్యత్ కోసమని, జగన్‌కు ఓటేస్తే..పథకాలు కొనసాగింపు ఉంటుందని, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు ముగింపేనని అన్నారు. పొరపాటున బాబుకు ఓటేస్తే.. పసుపుపతి నిద్రలేస్తాడని, వదల బొమ్మాళి అంటూ పేదల రక్తం తాగుతాడని హెచ్చరించారు. బాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనన్నారు. 2014లో చంద్రబాబు చేసిన మోసాలు గుర్తున్నాయా?. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? రూ. 87,612 కోట్ల రుణాలు మాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? అంతేకాదు.. పెట్టుబడి సాయం కింద బాబు ఏనాడు ఒక్క రూపాయి ఇవ్వలేదు . 14 ఏళ్లలో బాబు ఏనాడు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వలేదు. డ్వాక్రా రుణాలు రద్దు చేస్తానన్నాడు.. చేశాడా?. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా? గర్భిణీ స్త్రీలకు రూ. 10 వేలు ఇస్తానన్నాడు.. ఇచ్చాడా? గ్యాస్ సిలిండర్‌పై రూ. 100 సబ్సిడీ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా? బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని విడిపిస్తానన్నాడు.. విడిపించాడా?అంటూ జగన్ విమర్శలు చేశారు. పిల్లలను బడులకు పంపే తల్లులకు ఇచ్చే అమ్మఒడిని రూ.17 వేలుకు పెంచాం అన్నారు. ఏపీలో టీడీపీ,జనసేన , బీజేపీ కూటమి మేనిపెస్టో విడుదల చేసింది. ఈ మేనిఫెస్టోలో బీజేపీ ముద్ర లేదు. కనీసం మోదీ ఫోటో లేదు. కానీ కూటమి సింబల్ మాత్రం ఉంది. ఈ మేనిఫెస్టో కార్యక్రమంలో ఏపీ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ సిద్దార్థ నాథ్ సింగ్ పాల్గొన్నారు. మేనిఫెస్టోకు తమ సపోర్టు ఉంటుందన్నారు. అయితే ఆయన మేనిఫెస్టో ఆవిష్కరణ చేయలేదు. చంద్రబాబు, పవన్ మాత్రమే చేశారు. ఈ ఘటనలపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన మేనిఫెస్టోలో మోదీ ఫోటో లేకపోవడంతో భిన్నంగా స్పందించారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నా.. మేనిఫెస్టోపై మోదీ బొమ్మ లేదన్నారు. మూడు పార్టీలు కలసి రెడీ చేసిన మేనిఫెస్టోలో మొదట మోదీ బొమ్మ ఉందని.. తర్వాత ఢిల్లీ నుంచి వారికి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. మోదీ ఫోటో మేనిఫెస్టోలో పెట్టవద్దని చెప్పారని జగన్ ప్రకటించారు. అందుకే మేనిఫెస్టో ప్రకటన ఆలస్యమ యిందన్నారు. కూటమిలో ముగ్గురు ఉన్నా మోదీ ఫోటో పెట్టుకోలేని పరిస్థితి చంద్రబాబుకు లేదని ఎద్దేవా చేశారు. ముగ్గురు కూటమిలో ఉండి.. ముగ్గురు ఫోటోలను మేనిఫెస్టోలో పెట్టుకోలేకపోయారని విమర్శించారు. జగన్ మేనిఫెస్టో పెట్టి అమలు చేశాడు కాబట్టి వాటిపై ఓ రూపాయి ఎక్కువే ఇస్తామని చంద్రబాబు చెబుతున్నారని జగన్ మండిపడ్డారు. వైసీపీ మేనిఫెస్టోకు కౌంటర్ గా వారు కూడా లిస్ట్ చదువుతున్నారని.. ఈ లిస్ట్‌లో స్కీంలు ఉన్నాయి అనుకుంటే నా మీద తిట్లు, శాపనార్థాలు, బెదిరింపులు, బూతులు, అబద్దాల హామీలు ఉన్నాయన్నారు. మీ సంస్కారానికి ఒక నమస్కారం, జగన్ ను ఎందుకు చంపకూడదు అంటు దారుణంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. చేతకాని వారికి కోపమేక్కువ అని ఒక సామెత ఉంది. చంద్రబాబు, నువ్వు పేదలకు చేసిన మంచేమిటి అంటే సమాధానం లేదన్నారు. పాత మేనిఫేస్టో అమలు చేసింది లేదు, మరి కొత్త మేనిఫేస్టోకి విశ్వసనీయత ఏమిటి, విలువ ఏమిటి అంటే కూడా సమాధానం రాదన్నారు. ప్రజలకు జవాబు చెప్పకుండా జగన్ తిడితే ఎం ప్రయోజనం అని ప్రశ్నించారు. ఎవరు ఇంటి ఇంటికి మంచి చేశారు, ఎవరు ప్రజల్ని మోసం చేశారనేది, వారి చరిత్ర అందరికి తెలుసని జగన్ వ్యాఖ్యానించారు.

# టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు
- మళ్లీ అమ్మాయిలదే హవా
- నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. బాలురు కంటే 3.81 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రైవేట్ విద్యార్థుల్లో 49.73 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వీరిలో బాలురు 47.40 శాతం, బాలికలు 54.14 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్‌లో కూడా బాలురు కంటే బాలికలు 6.74 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఈ సంవత్సరం 3927 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం 6 పాఠశాలల్లో మాత్రమే జీరో పాస్ పర్సెంటైల్ నమోదైంది.ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఇకపోతే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.

# పదేళ్లలో తెలంగాణకు ఇచ్చింది గాడిదగుడ్డు

- అధికారం కోసం రాముడినీ వదలని బిజెపి
- తెలంగాణ ఏర్పాటునే విమర్శించిన మోడీ
- రిజర్వేషన్ల రద్దుకు కుట్ర పన్నుతున్నారు
- కరీంనగర్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

**కరీంనగర్, ఏప్రిల్30 (పీపుల్స్ మోటివేషన్):**



పదేళ్లలో తెలంగాణకు మోడీ ఇచ్చింది..గాడిద గుడ్డు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం కోసం బిజెపి..రాముడిని కూడా వదలటం లేదని విమర్శించారు. కళ్యాణం జరగకముందే అక్షింతలు పంచి శ్రీరాముడిని అవమానించారని బిజెపిపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..పదేళ్లలో కరీంనగర్ గడ్డకు బండి సంజయ్ చేసింది ఏం లేదన్నారు. పార్లమెంట్ సాక్షిగా మోడీ.. తెలంగాణ ఏర్పాటును అవమానించారు. మోడీ తెలంగాణ తల్లిని అవమానిస్తుంటే.. బండి సంజయ్ చూస్తూ ఉండిపోయాడని మండిపడ్డారు.ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. 10 ఏళ్లు ప్రధానిగా ఉండి తెలంగాణకు మోదీ ఇచ్చిందేమి లేదన్నారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. కర్ణాటకకు చెంబు, ఏపీకి మట్టి, చెంబుడు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇవే మోదీ పదేళ్లలో ఇచ్చారని విమర్శించారు. 2014 లో సోనియమ్మ తెలంగాణకు ఇచ్చిన హామీలను మోదీ అమలు చేయలేదని ఆరోపించారు. జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ జన జాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిని సంపి బిడ్డను బతికించారని మోదీ పార్లమెంట్ సాక్షిగా అన్నారని.. నరేంద్ర మోదీ తెలంగాణను అవమానించినప్పుడు బండి ఎందుకు మౌనంగాఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు నిజామాబాద్ గుండు, కరీంనగర్ అరగుండు చేసిందేమి లేదని విమర్శించారు. ఇప్పుడు వచ్చి మాయమాటలతో తెలంగాణను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ చేతిలో కరీంనగర్, పాలమూరు జిల్లాలు బందీ అయ్యాయని విమర్శించారు. సెమీ ఫైల్స్ లో కేసీఆర్ ను ఓడించినట్టు ఫైనల్స్ లో బీజేపీ, నరేంద్ర మోదీని ఓడించాలని కోరారు. ఇకపోతే రిజర్వేషన్లపై బిజెపి కుట్ర చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు మోడీ, అమిత్ షాలు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. గత పదేళ్లలో పాలమూరు, కరీంనగర్ జిల్లాలు కెసిఆర్ చేతుల్లో బంది అయ్యాయని చెప్పారు. ఈ జిల్లాలకు కెసిఆర్ ఏం చేయలేదన్నారు. సెమీఫైనల్స్ లో కెసిఆర్ ను చిత్తుగా ఓడించారు.. ఇప్పుడు ఫైనల్లో మరోసారి చిత్తుగా ఓడించాలని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# లవ్ డ్రామా సినిమాలంటే ఇష్టం



● నటి మాళవికా మోహన్

మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో తెలిసిందే! ప్రస్తుతం ఆమె చేతిలో తమిళంలో 'తంగలాన్', తెలుగులో 'రాజా సాబ్', హిందీలో 'యుధ్ర' చిత్రాలున్నాయి. అయితే ఈ మూడు చిత్రాలు షూటింగ్‌కు విరామం రావడంతో ఆమె కాస్త చిల్ అవుతున్నారు. ఇటీవల ఫారిన్ ట్రిప్ వేసిన ఆమె ప్రస్తుతం ఇంట్లో ఉంటూ అభిమానులతో నెట్టింట ముచ్చట్లు పెడుతున్నారు. 'ఆస్క్ మాళవిక' అంటూ ట్విటర్‌లో క్వశ్చన్ అండ్ ఆన్సర్ సెషన్ నిర్వహించారు. ఆమె నటిస్తున్న చిత్రాలు, ఇష్టాయిష్టాల గురించి పలువురు నెటిజన్లు అడగగా, ఓ నెటిజన్ మాత్రం అసహనానికి గురయ్యే ప్రశ్న అడిగాడు. ఇంతకీ అతను అడిగిన ప్రశ్న ఏంటంటే.. 'గ్లామర్ షో చేయడం కాకుండా పాత్రకు తగ్గట్లు యాక్ట్ చేయడం ఎప్పుడు మొదలుపెడతారు' అని అడిగాడు. ఆ ప్రశ్నకు అసహనానికి లోనైన మాళవిక 'నేను చేయను. నీకు ఏమైనా ఇబ్బందా?' అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చింది. 'ఫీల్ అవ్వకండి మేడమ్', 'మీరు అలాంటి వారికి ఎందుకు ఆన్సర్ ఇస్తారు' అంటూ మరికొందరు అభిమానులు ఆమెను కూల్ చేశారు. తనకు లవ్ డ్రామా, రొమాంటిక్ కామెడీ, థ్రిల్లర్ జానర్ సినిమాలంటే చాలా ఇష్టమని చెప్పారు. కథానాయికల్లో అనుష్కాశెట్టి, సమంత అంటే చాలా ఇష్టమని, ఫస్ట్ సెలబ్రిటీ క్రష్ హృతిక్ రోషన్ అని తెలిపింది.

# శబరి నుంచి అలసిన ఊపిరి పాట విడుదల




కోలీవుడ్ బ్యూటీ వరలక్ష్మి శరత్‌కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న నటిస్తోన్న చిత్రం శబరి. అనిల్ కట్జ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మల్టీలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. ఇప్పటికే మేకర్స్ శబరి ప్రపంచాన్ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన వీడియోలో? వరలక్ష్మి శరత్‌కుమార్ బైక్‌పై స్టైలిష్ గా రైడ్ చేస్తున్న విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం నుంచి అలసిన ఊపిరి సాంగ్‌ను లాంఛ్ చేశాడు డైరెక్టర్ కరుణకుమార్. వరలక్ష్మి సోలో ట్రాక్ సినిమాకు హైలెట్‌గా నిలవనుందని విజువల్స్ చూస్తే అర్థమవుతోంది. ఈ సందర్భంగా కరుణకుమార్ మాట్లాడుతూ.. పాట లిరిక్స్, విజువల్ ప్రెజెంటేషన్ నాకు బాగా నచ్చాయి. సినిమాలో చూపించిన తల్లీ కూతుళ్ల సెంటిమెంట్ యూనివర్సల్ స్థాయిలో ఉంది. సినిమా కోసం టీమ్ తమ మనస్సు పెట్టి పనిచేసింది. వరలక్ష్మి లేడీ ఓరియెంటెడ్ పాత్రలో అద్భుతంగా నటిస్తోంది. దర్శకుడు అనిల్ కట్జ్ చాలా ఆసక్తికరమైన విషయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడని మాత్రం ఖచ్చితంగా చెప్పగలనన్నాడు. వరలక్ష్మి శరత్ కుమార్ కూతురితో కలిసి అటవీ ప్రాంతంలో ఉన్న ఓ ఇంటికొస్తుంది. అయితే ఆ ఇంట్లోకి గుర్తు తెలియని ఆగంతుడు ప్రవేశిస్తాడు. ఇంతకీ ఆ ఇంట్లో ఏం జరిగిందనేది సస్పెన్స్ లో పెడుతూ కట్ చేసిన వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ వీడియోతో సినిమాలో థ్రిల్లింగ్‌కు గురి చేసే అంశాలున్నట్టు చెబుతున్నాడు. శబరి చిత్రంలో గణేశ్ వెంకట్రామన్, మిమే గోపి, సునయన, శశాంక్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. మహర్షి కొండ్ల సమర్పణలో మహేంద్ర నాథ్ కొండ్ల నిర్మిస్తున్న ఈ చిత్రంలో బేబి కృతిక, రాజశ్రీ నాయర్, భద్రమ్, ఫణి, కృష్ణ తేజ, ప్రభు, అర్చన అనంత్, కేశవ్ దీపక్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ఎగ్ ఫ్రీజింగ్ చేయించా

**నటి మెహ్రీన్ వెల్లడి**

ఇటీవల హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చేసిన కామెంట్స్ ఫిల్మ్ వర్గాల్లో హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుత రోజుల్లో సరైన రిలేషన్ షిప్ దొరకడం చాలా కష్టమని.. అందుకే తాను ఎగ్ ఫ్రీజింగ్ గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. దీంతో అసలు ఎగ్ ఫ్రీజింగ్ అంటే ఏంటీ ? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఎగ్ ఫ్రీజింగ్ అంటే వయసులో ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన అండాల్ని భద్రపరచుకోవడం. కావాల్సినప్పుడు పిల్లలను కనే వెసులుబాటు కల్పిస్తోన్న ఈ సంతాన పద్ధతిని చాలా మంది హీరోయిన్స్ పాటిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ ఈ ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోగా.. ఇప్పుడు హీరోయిన్ మెహ్రీన్ కూడా ఆ జాబితాలో చేరారు. తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకున్నానని.. గత రెండేళ్లుగా దీనికోసం ప్రయత్నిస్తున్నట్లు ఓ వీడియోను షేర్ చేస్తూ అసలు విషయం బయటపెట్టింది. 'ఇది నా వ్యక్తిగత విషయం.. కానీ అందరితో పంచుకోవాలా ?వద్దా? అని చాలాసార్లు ఆలోచించాను. కానీ నాలాంటి చాలా మంది మహిళలు ఈ ప్రపంచంలో ఉన్నారు. ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి ?ఎప్పుడు పిల్లలను కనాలి ? అని ఇంకా నిర్ణయించుకోలేకపోతున్నారు. భవిష్యత్తు కోసం ఇది చాలా ముఖ్యం అని నేను భావించాను. దీని గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడడం లేదు. కానీ ఇప్పుడు మారుతున్న టెక్నాలజీ సాయంతో మన కోసం మనం మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. తల్లి కావాలనేది నా కల. కానీ అందుకు కొన్ని సంవత్సరాలు ఆలస్యం కావచ్చు. అందుకే ఈ ఎగ్ ఫ్రీజింగ్. ఆసుపత్రులంటే భయం ఉన్న నాలాంటి వారికి ఇది పెద్ద సవాలుగా మారింది. ఎందుకంటే హార్మోన్ల ఇంజక్షన్స్ కారణంగా నేను ఆసుపత్రికి వెళ్లిన ప్రతిసారీ కళ్లు తిరిగి పడిపోయాను. ఇది విలువైదేనా అని అడిగితే కచ్చితంగా అవును అని చెబుతాను. మీరు ఏ పని చేసినా మీకోసమే చేయండి.. ఇందుకు ఎప్పుడూ నా పక్కనే ఉన్న నా గైనకాలజిస్ట్ డాక్టర్ రిమ్మీ.. మా అమ్మకు ధన్యవాదాలు' అంటూ మెహ్రీన్ రాసుకొచ్చారు. ప్రస్తుతం మెహ్రీన్ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరలవుతుంది.

# పరిశ్రమలో తగినంత గుర్తింపు రాలేదు

**అగ్ర కథానాయిక ఇలియానా**

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా అగ్ర కథానాయకుల సరసన అలరించారు ఇలియానా. తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను నటించిన ఓ బాలీవుడ్ చిత్రం తర్వాత దక్షిణాదిలో అవకాశాలు తగ్గాయన్నారు. '2012లో అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కిన 'బర్ఫీ'లో ప్రధానపాత్ర పోషించాను. అప్పటికే నేను దక్షిణాదిలో ఫుల్ బిజీ. బర్ఫీ కథా చాలా నచ్చింది. అలాంటి చిత్రాల్లో అవకాశాలు అరుదుగా వస్తాయనిపించింది. దాన్ని వదులుకోవడం తెలివి తక్కువతనంగా భావించాను. అందుకే ఓకే చేశా. అనుకున్నట్లుగానే అది ప్రేక్షకాదరణ పొందింది. దీంతో అందరూ నేను దక్షిణాదిని వదిలేసి బాలీవుడ్‌కు మకాం మార్చానని అనుకున్నారు. ఇక సౌత్ ఫిల్మ్స్‌లో నటించనని భావించారు. ఆ అపోహతోనే నాకు అవకాశం ఇచ్చేందుకు దర్శకనిర్మాతలు ఆసక్తి చూపలేదు. బాలీవుడ్‌కు వెళ్లాక నేను సినిమాలు ఎంపిక చేసే విధానంలో మార్పు వచ్చింది. చాలా సెలక్టివ్‌గా వ్యవహరించా. ఏ పని అయినా నిజాయితీగా చేస్తా. నా పాత్రకు వందశాతం న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాను. కానీ పరిశ్రమకి వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా.. నాకు రావాల్సిన గుర్తింపు రాలేదనిపిస్తుంది. దానికి కారణం కూడా తెలీదు' అని చెప్పారు. తాజాగా ఇలియానా 'దో ఔర్ దో ప్యార్'తో ప్రేక్షకులను పలకరించారు. విద్యాబాలన్, ప్రతిక్ గాంధీలు ఇందులో కీలకపాత్రలు పోషించారు. ఇటీవల విడుదలైన ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ అందుకుంది. కొన్ని నెలల క్రితం ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com